# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**గురువారం, మార్చి 24, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- V నంబరు -- 1**

**శక సంవత్సరం - 1933, చైత్రం -3**

**THURSDAY, THE 24th MARCH, 2011**

**13 L.A. VII SESSION, VOL— V No. - 1**

**3 - Chaitra, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఇరవై ఐదవ రోజు)**

**గురువారం, మార్చి 24, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. ప్రకటన
' చిన్న పిల్లలు – శాసన మండలి ' అనే అంశంపై ' యునిసెఫ్ ' తయారు చేసిన నివేదిక గురించి
3. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
4. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం–1)
5. ప్రభుత్వ బిల్లు
2011, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)
6. 2011–2012 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు
7. కోత తీర్మానాలు (అనుబంధం – 2)
8. ప్రకటన
సాయంత్రం స్వీకరించబోయే బిల్లుల గురించి
9. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## గురువారం, మార్చి 24, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(సభ ప్రారంభమైన వెంటనే తెలంగాణ ప్రాంతానికి చెందిన గౌరవ సభ్యులు శ్రీ సోమారపు సత్యనారాయణ, శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, శ్రీ చిరుమర్తి లింగయ్య తమ స్థానాలను విడచి ముందుకు వచ్చి "జై తెలంగాణా, జై జై తెలంగాణా" " పార్లమెంటులో తెలంగాణా బిల్లును ప్రవేశ పెట్టాలి " అంటూ నినాదాలు చేయ సాగారు)

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి " భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జెఎల్‌సి వేయాలి" అని వ్రాసి వున్న ప్లకార్డులు ప్రదర్శించారు)

MR.DEPUTY SPEAKER: Satyanarayana Garu, you have already come to my chambers on this issue. I will discuss with you again and I will post it at an appropriate time. Now, please go back to your seats. దయచేసి కూర్చోండి.

(MEMBERS RAISING THE SLOGANS RESUMED THEIR SEATS)

I am in receipt of Adjournment Motions today.

1. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the hardships of 10,000 workers of Singareni Collieries due to alleged retirements is disallowed.

2. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding the need to provide re-employment to 10,000 workers who are alleged to have been dismissed from service in Singareni Collieries is also disallowed.

I have an announcement to make.

## ప్రకటన

### ‘ చిన్న పిల్లలు – శాసన మండలి ’ అనే అంశంపై ‘ యునిసెఫ్ ’ తయారు చేసిన నివేదిక గురించి

I am to announce to the House that the "Children's issues and the Legislature", a Report on the Q&A (Questions and Answers) sessions of Andhra Pradesh Legislative Assembly and Council - 2009-10, prepared by UNICEF under the aegis of the Knowledge Partnership between Andhra Pradesh State Legislature and United Nations in India will be released in Committee Hall No.1 of the Assembly Buildings at 11.00 a.m. today i.e., the 24th March, 2011.

It is an effort made by UNICEF and our Legislature to promote the children's issues and highlight the issues across Andhra Pradesh. I request all the Floor Leaders and the Hon'ble Members to participate in the programme.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట) (మైకు లేకుండా) : సింగరేణి కాలరీస్‌లో 10 వేల మందిని తొలగించారు. వారు అనారోగ్యాలకు గురై, ఆకలి చావులకు గురై, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి, సింగరేణి కాలరీస్‌కి సంబంధించిన చర్చను చేపట్టాలి.

శ్రీ జి. మల్లేశ్ (బెల్లంపల్లి) (మైకు లేకుండా) : సింగరేణి పరిశ్రమ మన రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకమైనది, తెలంగాణాకు గుండెకాయ వంటిది. అక్కడ 10 వేల మంది కార్మికులను తొలగించడం జరిగింది. మన ప్రభుత్వం స్పందిస్తే వారిని తిరిగి విధులలోకి తీసుకునే అవకాశముంది. ప్రభుత్వం నిద్ర మత్తును వీడి స్పందించాలి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : మానవతా దృక్పథంతో ఆలోచించి వారిని విధులలోకి తీసుకోవాలి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక అడ్జర్న్‌మెంటు మోషన్‌లో dismissed from service అన్నారు, మరో అడ్జర్న్‌మెంటు మోషన్‌లో deliberately retired from service అన్నారు. మల్లేశ్ గారు ఇచ్చిన అడ్జర్న్‌మెంటు మోషన్‌లో బలవంతంగా రిటైర్ చేశారన్నారు. మీరేమో డిస్మిస్ చేశారంటున్నారు. How can both of them be clubbed?

శ్రీ జి.కిషన్ రెడ్డి : డిస్మిస్ చేశారు సార్.

శ్రీ డి.శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా, ఈ అంశం పైన let them come in a different form. If you give us time, we will definitely answer.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభా సమయం కేవలం అయిదు రోజులు మాత్రమే మిగిలి ఉంది. కనుక సభా సమయాన్ని వృథా చేసుకోకుండా జాగ్రత్తగా ఉపయోగించుకుందాం. దయచేసి సహకరించండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి ః ఒక మీటింగును ఏర్పాటు చేయమనండి సార్.

MR.DEPUTY SPEAKER: Without being specific, how can you say "call for a meeting?" There should be some validity to what you are saying. సింగరేణి కాలరీస్ కార్మికుల సమస్యల పైన meeting call for చేయమన్నప్పుడు, ఏ అంశాల పైన మాట్లాడాలో మీరు మంత్రి గారి దృష్టికి స్పెసిఫిక్‌గా తీసుకువచ్చినట్లయితే వారు ఒక మీటింగును ఏర్పాటు చేయగలుగుతారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః గవర్నమెంటు స్టాండ్ ఏమిటో చెప్పమనండి సార్.

MR.DEPUTY SPEAKER: They have already clarified. If you come in a different form, they are ready to debate on the issue.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః డిస్మిస్ చేయబడిన కార్మికులలో ఒక్క రోజే ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఆకలి చావులకు గురవుతున్నారు. ట్రీట్‌మెంటు కూడా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి, ఒక మీటింగును ఏర్పాటు చేయమని మంత్రి గారితో చెప్పండి సార్. రాజకీయాలకు సంబంధం లేదు, మానవతా దృ క్పథంతో అడుగుతున్నాం.

MR.DEPUTY SPEAKER: Yes, Minister for Legislative Affairs to request the concerned Minister to hold a review meeting on Singareni Collieries and invite all of them.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) ః అధ్యక్షా, మా అంశాన్ని కూడా చేపట్టమని ఆదేశాలివ్వండి.

MR.DEPUTY SPEAKER: The concerned Minister may be asked to review the issue one more time based on the specific Adjournment Motion given with regard to the employees issue of Singareni Collieries.

SRI D.SRIDHAR BABU: We will convey the issue to the Hon'ble Chief Minister. As such, the matter is totally handled by the Ministry of Energy. We will convey it and get back to the Hon'ble Members.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) (మైకు లేకుండా) ః అధ్యక్షా, మిమ్మల్ని మేము ప్రార్థించేది ఒక్కటే, పదే పదే సభను వాయిదా వేసుకొని వెళ్లే దాని కంటే, ప్రభుత్వ నిర్ణయం వచ్చేంత వరకు సభను వాయిదా వేయండి. అర గంట, గంటపాటు వాయిదా వేసి, మరలా సమావేశపరచి, మేము పోడియం వద్దకు వచ్చి, మిమ్మల్ని ఇబ్బంది పెట్టే పరిస్థితులు మంచిది కాదు. Let the Government take a decision and till such time, మీరు వాయిదా వేయండి. లేకపోతే *sine die* చేయండి. ఈ ప్రభుత్వం శాసన సభ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అయిదారు రోజుల నుండి ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ మాట్లాడుతుంటే, ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లతారు... సగం మంది మంత్రులు శాసన సభకు రారు.. సమస్యల పైన చర్చించరు..

MR.DEPUTY SPEAKER: This House belongs to everybody and not to any one section.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! وقف بورڈ کی پوری زمینوں پر قبضے ہو رہے ہیں، لیکن حکومت اس کے بارے میں کچھ بول ہی نہیں رہی ہے۔ اس بارے میں بھی حکومت کو ایک بیان دینے کے لئے بولئے۔ ہاؤز کمیٹی یا جے ایل سی کے سلسلہ میں بھی کچھ فیصلہ لینے کے لئے بولئے صاحب۔ اس بیان میں اوقافی زمینوں کے تعلق سے کچھ تذکرہ ہوتا ہو تو ہم debate کے لئے آجائیں گے۔

جناب ڈپٹی اسپیکر (Mr. Deputy Speaker): اویسی صاحب! منسٹر صاحب نے کل آپ کو اس بارے میں بتلایا تھا۔

MR.DEPUTY SPEAKER: Let us move on to the question hour.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అధ్యక్షా, మీ మీద గౌరవంతో వెల్ లోకి రాలేదు. వచ్చే పరిస్థితులను మీరు గానీ, ప్రభుత్వం గానీ మాకు కల్పించవద్దు. దయచేసి మైక్ పర్మిషన్ ఇవ్వండి.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! زمینوں کے allotment میں terms and conditions کے جو بھی violations ہوں، تو ان لوگوں کو نوٹس دیکر ان کے خلاف کاروائی کی جانی چاہئے۔ لیکن حکومت کی طرف سے اس طرح کا کوئی تیقن نہیں دیا جا رہا ہے۔ اوقاف کی زمینیں کچھ بچی ہی نہیں کیونکہ وہ مختلف لوگوں کو eft and right دے دی گئی ہیں۔

جناب ڈپٹی اسپیکر (Mr.Deputy Speaker): آپ کو جو additional information چاہئے تھا، وہ منسٹر صاحب دے دیں گے۔

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! منسٹر صاحب اپنے بیان میں اوقافی زمینوں کا کوئی تذکرہ کر ہی نہیں رہے ہیں۔

جناب ڈپٹی اسپیکر (Mr.Deputy Speaker): کل شاید منسٹر صاحب نے اس بارے میں کچھ ذکر کیا تھا۔

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! منسٹر صاحب نے جواب دیتے ہوئے بھی اس سلسلہ میں کچھ نہیں کہا۔

جناب ڈپٹی اسپیکر (Mr.Deputy Speaker): آپ بیٹھئے، میں کوشش کرتا ہوں۔

ఉ. 9.10

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) (మైకు లేకుండా): అధ్యక్షా, స్టేట్‌మెంటు పైన చర్చించడానికి అంగీకరించారు. చర్చించిన తర్వాత హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Let the Government react Sir.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా): అధ్యక్షా, మాకు మైకు ఇవ్వొద్దని అధికార పక్ష సభ్యులు ఛైర్‌ను డిక్టేట్ చేస్తున్నారు.

MR.DEPUTY SPEAKER: There are well established procedures that we are following in this House. So, based on the issue raised by all of you, let us go into a debate. ఆ డిస్కషన్‌లో వచ్చిన ప్రధాన అంశాలపైన ప్రభుత్వం నుంచి ఏ విధమైన స్పందన ఉన్నదో చూసి అప్పుడు మీరు మరొక్కసారి మీ డిమాండ్ పైన లేవనెత్తండి.

SRI PAYYAVULA KESHAV (Without mike): We assure you that we will go for a debate.

SRI AKBARUDDIN OWAISI: Sir, we are not getting any assurance from the Government.

MR.DEPUTY SPEAKER: Owaisi saheb, it seems yesterday the Hon'ble Minister has clarified on that point.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా): సార్, మాకు మైక్ ఇస్తే ఆన్ రికార్డ్ చెబుతాను. అధికారపక్ష సభ్యులకు వినిపించకపోతే వినిపించే విధంగా చెబుతాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, there is no mention about our issue therein.

MR.DEPUTY SPEAKER: You please be seated.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంపై స్పందించి పాలసీని రెవ్యూ చేస్తామని ఈ సభలోనే రెండవసారి కూడా చెప్పడం జరిగింది. సోదరులు కేశవ్ గారు మాట్లాడుతూ గౌరవ మంత్రుల విషయంలో కూడా ఒక కామెంట్ చేయడం జరిగింది. ఈ రోజు కౌన్సిల్ సమావేశం కూడా ఉన్నది. కౌన్సిల్ ఉన్నప్పుడు క్వశ్చన్స్ ఉంటాయి. క్వశ్చన్స్ పరంగా బ్రీఫింగ్ ఉంటుంది. బ్రీఫింగ్ విషయంలో సంబంధిత మంత్రులకు సమయం కేటాయించాల్సిన అవసరముంటుంది. ఆ విషయం తెలిసి కూడా గౌరవ సభ్యులు కావాలని ఈ విధంగా మాట్లాడటం మంచిది కాదు.

రెండవది, ప్రభుత్వ పరంగా నాలుగు రోజుల నుంచి మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి, డిబేట్ చేయడానికి, డిస్కషన్ చేయడానికి రెడీగా ఉన్నారు. డిబేట్ చేయకుండా, డిస్కషన్ చేయకుండా నిన్న మంత్రి గారు చెప్పినట్లుగా without diagnosis డాక్టర్ దగ్గరికి వెళ్లి ఆపరేషన్ చేయమనే విధంగా వారి వైఖరి ఉన్నదని

చెప్పడం జరిగింది. ఈ రోజు కూడా మేం చెబుతున్నదేమిటంటే డిబేట్, డిస్కషన్ చేసిన తర్వాత వారు డిమాండ్స్‌ను లేవనెత్తే అవకాశముంటుంది కనుక అప్పుడు డిమాండ్స్‌ను లేవనెత్తొచ్చు. అలా కాకుండా వారి మొండి వైఖరితో సభను స్టాల్ చేయడానికే ఉద్దేశపూర్వకంగా ఈ విధంగా చేయడం మంచిది కాదు. సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. మా సభ్యులందరూ చాలా ప్రశ్నలతో ఈ రోజు ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టాలనే ఆలోచనతో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమాధానం చెప్పడానికి మంత్రులు కూడా సిద్ధంగా ఉన్నారు. ప్రతి రోజు అందరు మంత్రులు సమాధానం ఇద్దామని రెడీగా వస్తే కావాలని ప్రతిపక్ష సభ్యులు సభను స్తంభింపజేసి సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇప్పుడు కూడా నేను వారిని కోరేదేమిటంటే క్వశ్చన్ అవర్ తర్వాత let them raise their demand. క్వశ్చన్ అవర్ అయితే ముందు కానివ్వండి.

SRI AKBARUDDIN OWAISI: Sir, our issue relating to wakf properties has not been addressed.

MR.DEPUTY SPEAKER: Owaisi saheb, you please be seated, I will make an effort. I will give you an opportunity. Please listen to me. The Hon'ble Minister for Major Industries is ready with the Statement which has already been laid on the Table. Once again, she will read the Statement. Let us go into the debate. After that, whatever demands you have, all of you can again add additional inputs to which the Government will respond.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! اگر کوئی اچھا ڈاکٹر ہوتا،تو مناسب علاج ہوسکتا تھا،لیکن یہاں پر ایسا نہیں ہے۔

DR. (SMT.) J.GEETHA REDDY (Major Industries): I would like to inform Owaisi saheb that I am a specialist in Gynaecology with two Memberships and a Fellowship. I was a very good Gynaecologist before I gave up the profession and came into politics. వారు నా గురించి అలాంటి కామెంట్ చేయలేరు. Please ask him to take it back.

SRI AKBARUDDIN OWAISI: I am not talking about a gynaeic problem. I am talking about the problem relating to wakf lands.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! یہاں پر کوئی اچھا ڈاکٹر ہوتا تو کوئی اور بات ہوتی۔ Test کے نام پر کچھ اور لکھ دیں تو بہت پریشانی ہوگی۔ ہمارے ساتھ ویسا ہی معاملہ کیا جارہا ہے۔ اوقافی زمینوں کے بارے میں کچھ بولا ہی نہیں جارہا ہے۔ ہم ایسے ڈاکٹروں سے کیا علاج کروائیں گے صاحب؟ صاحب! میں گیتا ریڈی میڈم کے بارے میں نہیں بول رہا ہوں، بلکہ اوقافی جائیدادوں کے تحفظ کے بارے میں بات کررہا ہوں۔

MR.DEPUTY SPEAKER: The issue here is that on his specific request about adding information regarding wakf lands as part of the Statement, can you make it supplemental in that?

శ్రీమతి జె. గీతారెడ్డిః అధ్యక్షా, యాక్చువల్‌గా వక్ఫ్ బోర్డ్ నాకు సంబంధం లేదు. It is being looked after by a different Minister. వాళ్లు రెయిజ్ చేసిన ఇష్యూస్ అన్నీ డిఫరెంట్, డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించినవి. అన్ని ఇష్యూలకు సంబంధించిన సమాచారం నా దగ్గర పెట్టాలంటే it is not possible. Let

them debate and discuss. ఆ తర్వాత whatever issues come in the discussion then the concerned Minister will respond to his particular query. I was asked about something else and I am prepared for that. వాళ్లు డిబేట్ చేసిన దాంట్లో ఏయే అంశాలు వస్తే ఆ అంశాల మీద రిప్లై ఇవ్వడానికి మేం రెడీగా ఉన్నాము.

శ్రీ పయ్యావుల కేశవ్: సార్. మేం ఆరు రోజులుగా ప్రభుత్వాన్ని అడుగుతున్న డిమాండ్‌పై కూడా వాళ్లకు స్పష్టత ఉన్నదో లేదో తెలియని పరిస్థితి. లేదంటే స్పష్టత ఉన్నా కూడా నటిస్తున్నారా అన్నది మా అనుమానం. భూములకు సంబంధించిన అన్ని విషయాల మీద విచారణ జరగాలని మేం డిమాండ్ అడుగుతున్నాం. భూమి కేటాయింపులు గాని, సేకరణలు గాని, మినహాయింపుల మీద గాని ఈ ప్రభుత్వంలో జె.ఎల్.సి వేయాలి మేం డిమాండ్ చేస్తున్నాం. గవర్నమెంట్ పదే పదే బ్రాహ్మణికి సంబంధించిన స్టేట్‌మెంట్ పట్టుకొని వచ్చి దాని మీద స్టేట్‌మెంట్ ఇచ్చాం, చర్చించండి అంటే ఆ బ్రాహ్మణి విషయంలో చర్చించడానికి ఇంకేం లేదు. ఒకే ఒక్క లైన్‌లో గవర్నమెంట్ ఎన్నో తప్పులు చేసింది మేం క్యాన్సిల్ చేస్తామని చెప్పడం మినహా గవర్నమెంటుకు కూడా ఇంకొక వేరే మార్గం లేదు. పుట్టిన దగ్గరి నుంచి చివరి దాకా ఎన్ని ఉల్లంఘనలు చేయాలో అన్ని ఉల్లంఘనలు బ్రాహ్మణి కేసులో ఉన్నాయి. అదొక్కటి చర్చించడానికి ఈ రోజు ఆరు రోజుల సభా సమయాన్ని మేం స్టాల్ చేయాల్సిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం ఆరు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎన్నో భ్రమలు, ఆశలు కల్పించి ఉద్యోగాలు వస్తాయనే ఒక వాతావరణాన్ని సృష్టించి వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములను పేదలు, దళితుల నుంచి లేకపోతే వక్ఫ్ ప్రాపర్టీస్‌కి సంబంధించిన భూములను లాక్కొని పెద్ద పెద్ద కంపెనీలకు కట్టబెట్టారు. ఆ కంపెనీల వలన ఏమైనా లాభం జరిగిందా అంటే లాభం జరగలేదు. ఒకప్పుడు నంబర్ వన్ స్థానానికి ఎదగాల్సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు ఆ విధంగా లేదు. ఈ రోజు గుజరాత్ రాష్ట్రం ఇరవై అయిదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తెస్తే ఇరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులతో సంతృప్తి చెందేటటువంటి మంత్రివర్గం ఇక్కడున్నది. లక్షల కోట్ల రూపాయల భూములు గుజరాత్ రాష్ట్రంలో ధారాదత్తం చేయలేదు. మేం అడిగిందేమిటంటే ఒక్క బ్రాహ్మణినే కాదు ఎమ్మార్ ప్రాపర్టీస్ మీద ఈ మంత్రివర్గంలో ఉన్న వ్యక్తులే కంప్లైంట్ చేశారు, లేకపోతే రహేజా మీద కంప్లైంట్ చేశారు. వారి వ్యక్తిగత హోదా లోనే కోర్టుకు వెళ్లి ఉండవచ్చు. కానీ ఒక శాసన సభ్యుడిగా నాకేదైనా అనుమానం వస్తే ఈ శాసన సభను వేదికగా చేసుకొని ప్రభుత్వాన్ని నిలదీసి పని చేయిస్తాను. కానీ మంత్రివర్గంలో ఉండే పెద్దలకే మంత్రివర్గం మీద నమ్మకం లేక హైకోర్టు తలుపులు తడితే ............

MR.DEPUTY SPEAKER: Same thing you are repeating everyday.

శ్రీ పయ్యావుల కేశవ్: సార్, మీరు కూడా వినాలి. ఈ శాసన సభకు హుందాను, గౌరవాన్ని ఇవ్వాలి. శాసన సభ నడుస్తుండగా ఈ ప్రభుత్వం ఒక పాపులర్ గవర్నమెంట్ అనిపించుకునే ప్రభుత్వం ఇంకా వీళ్లు అధికారంలో కొనసాగుతుండగా న్యాయవ్యవస్థ................

MR.DEPUTY SPEAKER: I am not allowing any debate.

శ్రీ పయ్యావుల కేశవ్: ఇది డిబేట్ జరగాలి సార్. లెజిస్లేటివ్ వ్యవస్థకు సరైన సంకేతాలు పోవడం లేదు.

MR.DEPUTY SPEAKER: Please raise your demand and conclude.

శ్రీ పయ్యావుల కేశవ్ః ప్రభుత్వంలో ఉన్న పెద్దలకే ఈ శాసన సభ మీద, ప్రభుత్వం మీద నమ్మకం లేకపోతే సామాన్య మానవుడు ఏ రకంగా ఈ ప్రభుత్వాన్ని నమ్మాలి.

ఉ.9.20

ఈ విధంగా సరైన సంకేతాలు పోవడం లేదు. మంత్రులు వ్యక్తిగత హోదాలో వెళ్లినా కూడా, శాసన సభ హుందాని, గౌరవాన్ని తగ్గించడం సరైనది కాదు. మేము మీ మీద నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచే ప్రభుత్వాన్ని పదే పదే అడిగితే రెవ్యూ చేస్తామంటున్నారు. ఆరున్నర సంవత్సరాలపాటు వారు చేయవలసిన అంశాన్ని చేయకుండా నిద్ర పోయి తప్పులు, ఉల్లంఘనలు పదే పదే అనేక సంస్థలు చేసిన పనుల మీద చర్యలు తీసుకోకుండా మేము ఇచ్చిన కంప్లైంట్ మీద కేంద్ర ఇన్‌కమ్ టాక్స్ శాఖ కూడా తప్పుపట్టి నిర్ధారించింది. నిన్న ప్రతిపక్షాలన్నీ మా అధినేతని కలిసి ఒక రిక్వెస్ట్ చేయడం జరిగింది. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. మీరు ఒక మెట్టు దిగాలని అంటే, నాకు పంతాలు, పట్టింపులు లేవు, దేని మీద మొత్తం జవాబుదారీగా వ్యవహరిస్తున్నామో ఆ అంశం ప్రజలకు తెలియాలని వారన్నారు. ప్రభుత్వాన్ని క్యాటగారికల్‌గా అష్యూరెన్స్ ఇవ్వమనండి. ప్రైమాఫేసీ ఇందులో లోపాలు, లోటుపాట్లు ఉన్నాయని భావిస్తే, మేము సభా సంఘాన్నో, జాయింట్ లెజిస్లేచర్ కమిటినో వేస్తామని ప్రకటిస్తే, చర్చ కొనసాగించడానికి అభ్యంతరం లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది.

పదే పదే సమావేశానికి పిలవడం, పోడియం వద్దకు వచ్చి మేము అల్లరి చేయడం, తమరు సభను అడ్జర్న్ చేయడం మాకు హుందాని, గౌరవాన్ని తీసుకురాదు. ఈ రోజు ప్రభుత్వం చేయవలసిన నిర్ణయం ప్రభుత్వం చేయవలసినదే. దీని మీద వేస్తారా, లేదా అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకూ సభను పదే పదే అడ్జర్న్ చేయకుండా వారు నిర్ణయం తీసుకున్న తరువాత అడ్జర్న్ చేయండి. మంత్రి గారు రోగ నిర్ధారణ చేయాలని అంటున్నారు. డాక్టర్ పోస్ట్‌మార్టం చేస్తారు. ప్రభుత్వ పరిస్థితి ఎలా ఉందంటే, అంపశయ్య మీద ఉన్నట్లుగా ఉంది. అన్ని రోగాలతో ఈ ప్రభుత్వం కుళ్లిపోయింది. వేరే నిర్ధారణ పరీక్షలు అవసరం లేదు. రోగి మోహం చూస్తేనే కనిపిస్తుంది. ఆ విధంగా ఇప్పుడు ప్రభుత్వం అంపశయ్య మీద ఉంది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వంలో ఉన్న డాక్టర్ పోస్ట్‌మార్టం చేయడానికి పనికి వస్తారు తప్ప వేరే దానికి రారు.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Deputy Speaker Sir, the stand of the entire opposition is one and we want a Joint Legislative Committee or a House Committee to be formed to look into the issue regarding the allotment and distribution of land. Sir, the Opposition parties are also agreeing for a discussion subject to assurance by the Government that during discussion, in case violations are found, the Government would immediately cancel the said allotments and form the Joint Legislative Committee or a House Committee.

Sir, I do not understand the reason as to why the Government is scared and is trying to escape from this issue. When everything is right and all is done in good interest of the State, there is no need for them to get scared. At the same time, the second issue is that we wanted the details of the wakf land which has been distributed. When we are discussing the issue about land distribution, I would like to give one or two examples, like the Alamgiri Mosque in Visakhapatnam and the land given to Gangavaram Port. The Government has distributed the land saying that it is a Government land whereas the Supreme Court has given a judgment stating that it is a wakf land. What about the land

allotted to Hindujas Sir? The land had been allotted way back in 1990s for the purpose of generating power. Did they use that land? No Sir. They did not make use of the land. Again, the matter was taken to the Supreme Court and the Wakf Board has won the case in the Supreme Court. And this Government says that before the treatment is given, investigations have to be carried out. We cannot trust these doctors because the land pertaining to Hazrat Baba Sharfuddin Pahadi, nearly 3,000 acres of wakf land was taken over by the Government and this Government only allotted the land for the purpose of International Airport. For our cure, we cannot trust these doctors. Sir, this Government is responsible for the demolition of Omar-E-Farooq Mosque also and they were silent spectators to this.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ان لوگوں نے ہماری زمین لے لی اور انٹرنیشنل ایرپورٹ کے پاس ہماری مسجدِ عمر فاروقؓ کو شہید کردیا۔ جب ہم ہماری زمین واپس مانگ رہے ہیں، تو یہ لوگ واپس نہیں دے رہے ہیں۔ آپ بتائیے! کیا ایسے لوگ ہمارے ساتھ انصاف کریں گے؟ یہ لوگ اوقافی زمینوں کے بارے میں کیوں نہیں کہنا چاہ رہے ہیں؟ Left and right ادھر تلگودیشم حکومت اور ادھر کانگریس حکومت نے کئی اوقافی زمینوں کو allot کردیا صاحب۔

MR.DEPUTY SPEAKER: Don't you think it would be appropriate if you mention this during the debate?

SRI AKBARUDDIN OWAISI: Omar-e-Farooq Mosque was demolished by this Government. They have promised in this House that they would re-construct this mosque. Sir I want to know the reason as to why they did not abide by the assurance made on the Floor of the House. Sir, they were also mere spectators when Babri Masjid was getting demolished. And this Government is responsible for the demolition of Omar-e-Farooq Mosque. How can we trust these doctors Sir? In the case of LANCO Hills, did they not violate the norms Sir?

MR.DEPUTY SPEAKER: I think we are completely straying away. Don't you think it will be appropriate if you raise these issues during the debate and the concerned Minister can also reply to your queries in an appropriate manner. Now, we are taking your opinion on the demand. Please raise your demand and conclude.

SRI AKBARUDDIN OWAISI: During their regime, the Telugu Desam Government and now the Congress Government have allotted the wakf lands left and right. After that, they are not abiding by the promises made. And they are saying that they are the best doctors. How can we trust them Sir? It is not possible.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! کیا یہ لوگ ڈاکٹرس ہیں؟ ان لوگوں نے تو ہم کو مار ہی ڈالا صاحب۔ ان لوگوں نے ہماری مسجد کو شہید کردیا۔ ایسے لوگ ہمارا کیا علاج کریں گے؟

Our demand is that a Joint Legislative Committee or a House should be constituted and in that Committee, Wakf land issues should also be addressed. Till then we are not going to give it up.

MR.DEPUTY SPEAKER: Yes, Minister for Revenue to clarify.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (రెవిన్యూ శాఖ మంత్రి): 16వ తేదీన తెలుగుదేశం పార్టీ వారు ఇచ్చిన వాయిదా తీర్మానం 'సెజ్‌ల పేరుతో హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో శంషాబాద్ పరిసరాల్లో దాదాపు 250 ఎకరాల భూమిని ప్రభుత్వం బ్రాహ్మణీ ఇన్‌ఫోటెక్ కంపెనీకి జరిపిన అక్రమ కేటాయింపులు మరియు అక్రమ బదలాయింపుల ద్వారా రూ.100 కోట్ల ప్రజల ఆస్తుల దుర్వినియోగంపై చర్యలు మరియు రాష్ట్రంలో ఇతర సెజ్‌లకు సంబంధించిన భూ కేటాయింపులపై చర్చను కోరుతూ ఇచ్చారు వారు ఇచ్చారు. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్‌ని మరుసటి రోజు అంటే 17వ తేదీ తయారుచేయడం జరిగింది. స్టేట్‌మెంట్ టేబుల్ మీద ప్లేస్ చేయడం జరిగింది. అందరికి అందచేయడం జరిగింది. ఆ స్టేట్‌మెంట్‌కి సంబంధించి రెండు సభల్లోనూ కోట్ చేయడం జరిగింది.

పదే పదే ప్రభుత్వం నుండి మేము, అటు నుండి వారు చెబుతున్నారు. మొదట చర్చించండి, తరువాత చర్య అనేది ప్రభుత్వం తీసుకుంటే దీనికి న్యాయం జరుగుతుంది, ఆ తరువాత వారిని డిమాండ్ చేయమని ప్రభుత్వం చెబుతూ వస్తోంది. తమరూ చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకూ 25 సంవత్సరాల నుండి ఒక చర్చ కాకముందే, ఒక కండిషన్ పెట్టి ఫలానా నిర్ణయం తీసుకుంటాము, ఫలానా ఎంక్వయిరీ చేస్తామనే కండిషన్ ప్రభుత్వం నుండి ప్రకటన చేసి చర్చ కొనసాగిస్తామని చెప్పిన సందర్భం లేదు. ఇక్కడే కాదు, పార్లమెంట్‌లో కూడా లేదు. ప్రజాస్వామ్యంలో లేదని నాకు ఉన్న లిమిటెడ్ నాలెడ్జ్ ప్రకారంగా చెబుతున్నాను. భూమికి సంబంధించి ప్రభుత్వ విషయంలో ఎక్కడయినా, ఏమయినా పొరపాటు జరిగి ఉంటే, సరిదిద్దడానికి బేషజాలు లేవని చెప్పదలచుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు కూడా ఈ విషయమై చెప్పారు. మొన్ననే 14వ తేదీన ఈ అంశం మీద 13,14 శాఖలకు సంబంధించిన వారందరిని పిలిపించి వివరంగా మాట్లాడడం జరిగింది. ఒక నెల రోజుల్లో డ్రాఫ్ట్ రిపోర్ట్‌ను తయారుచేయమన్నాము. పేదల భూములకు సంబంధించిన విషయం కాబట్టి, పరిశ్రమల శాఖ వారిని ఎవరికి ఎంత భూమిని ఇవ్వాలి, జ్యుడిషియల్ అలకేషన్ ప్రాస్పెక్టివ్, రెట్రాస్పెక్టివ్‌గా అన్నీ పరిశీలించాలని చెప్పడం జరిగింది. అవసరమయితే, అందరి ఆమోదంతో ఒక డ్రాఫ్ట్ రిపోర్ట్‌ని తీసుకువచ్చి చర్చను చేపట్టి అన్ని పార్టీలతో మాట్లాడి అవసరమయితే భవిష్యత్తులో భూమిని కాపాడుకోవడానికి అన్ని చర్యలు తీసుకుం**టాము.**

ఉ.9.30

భూమి ఒకసారి ప్రభుత్వం చేత్తుల్లోంచి పోతే మళ్లీ కష్టమౌతుంది. డబ్బులు పోతే ఇబ్బంది లేదు. We can generate but not the land. We know that. అందుకని, గతంలో తప్పులు జరిగాయా, లేక ఇప్పుడు తప్పులు జరుగుతున్నాయా అన్నది కాదు. ఈ విషయంలో ఒక సొల్యూషన్ తీసుకురావాలి. ఈ విషయంలో రెస్పాన్సిబిలిటీ మీపైనా, మా పైనా కూడా ఉంటుంది. ఒక డ్రాఫ్ట్ కూడా తీసుకురాబోతున్నాం. దీని విషయంలో చర్చిద్దాం. అవసరమైతే, ఇదే శాసన సభలో రాబోయే రోజుల్లో ఒక చట్ట భద్రత తీసుకువచ్చి, ప్రతి అంగుళం భూమి విషయమై ఏ విధమైన మార్గదర్శకాలు ఇవ్వాలో తప్పకుండా ఆలోచన చేద్దాం. ఈ విషయంలో మీ సహకారం కూడా తీసుకొంటాం. సభలో చర్చించడానికి చాలా ఇష్యూలు, సమస్యలు ఉన్నాయి. ప్రతిరోజూ ప్రశ్నోత్తరాల సమయం వృధా అవుతోంది. శాసన సభ సమావేశాలు ముగియడానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉంది. ఈనాటి నుండైనా మిగిలిన అంశాలను చర్చిద్దాం. ఈ రోజు ప్రశ్నోత్తరాలను జరగనివ్వండి. మంత్రి గారి స్టేట్‌మెంట్‌పై డిస్కస్ చేయండి. భూముల విషయంపై మీరు చర్చిస్తానంటే ఒక రోజు కాదు, మిగిలిన ఐదు రోజులూ చర్చించండి. మాకేమీ అభ్యంతరం లేదు. ఏ విషయం పైనైనా చర్చించడానికి, వాటి మీద

స్పందించడానికి మేం సిద్ధంగా ఉన్నాము. బండి ముందు గుర్రాన్ని కట్టాలే కానీ, బండి వెనుక కట్టి నడపడం భావ్యం కాదు. బండి వెనకే నేను గుర్రాన్ని కడతానంటే, బండి ముందుకు పోదు అధ్యక్షా. బండి ముందు గుర్రం ఉండాలి. దయచేసి ఈ స్టేట్‌మెంట్‌ని ఆపమని నేను అందరికీ అప్పీల్ చేస్తున్నాను, భేషజాలకు ఎవరూ పోరాదు. అందరూ శ్రీవైష్ణవులే కానీ బుట్టలోని చేపలు మాత్రం మాయమైపోతున్నాయి. అసెంబ్లీలో చర్చలు జరగడం లేదు. ప్రజలు కూడా మనందర్నీ ఈసడించుకొంటున్నారు. ఇది ఏ మాత్రం ధర్మం, న్యాయం కాదు. ప్రశ్నోత్తరాల సమయమైన తరువాత, మళ్లీ ఆ ఇష్యూని టేకప్ చేయాల్సిందిగా నేను మరో మారు మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేశ్ : అధ్యక్షా, మంత్రి గారు చాలా సున్నితమైన పదజాలంతో, చాలా నేర్పరి మాటలతో, మా హృదయాలను కదిలించే విధంగా గంభీరమైన ఉపన్యాసం చేసిందుకు నాకు సంతోషం కలిగింది. వాస్తవ జగత్తులోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రతిపక్షాల మైన మేము ఎందుకు ఇంత పట్టు పడుతున్నామో ఆలోచించాలి. బయట భూ కుంభకోణాల విషయంలో ప్రజలందరూ రెండు కళ్లతో చూస్తున్నారు. మీ ప్రభుత్వం 'భూములను కాపాడుతామని, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉంటుందని చెప్పారు. ఈ రోజు మేము హౌస్ కమిటీ లేదా జె.ఎల్.సి. వేయాల్సిందిగా కోరుతున్నాం. అలా కోరడంలో తప్పు లేదే? ఒకవేళ ఎటువంటి వివరాలు దొరక్కపోతే, ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేశాయని మీరు అనవచ్చు. లేదా తప్పు ఎవరైతే చేశారో, ఆ తప్పు చేసిన వారు శిక్షార్హులౌతారు. అందువల్ల పంతాలు పట్టింపులకు పోవాల్సిన అవసరం లేదు. సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రధాన ప్రతిపక్షం, మేమంతా ఈ సమస్యపైన పట్టుపడుతున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. పంతాలు పట్టింపులకు పోవాల్సిన అవసరం లేదు. ఈ శాసన సభకే గౌరవమైన అధ్యక్ష స్థానంలో ఉన్న మీ సూచనలను కూడా ఈ ప్రభుత్వం పాటించనందుకు నేను చాలా బాధపడుతున్నాను. ప్రభుత్వం మరోమారు ఆలోచించి, హౌస్ కమిటీ గానీ, జె.ఎల్.సి.ని గానీ నియమించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెపుతున్నాను. హౌస్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధానంగా చెపుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, రఘువీరారెడ్డి గారి స్టేట్‌మెంట్ చూసిన తరువాత, ప్రభుత్వానికి జ్ఞానోదయమైనట్లుగా కనిపిస్తోంది. అసలు భూములంటూ ఉంటే కదా రక్షించుకోడానికి? ఉన్న భూములన్నీ సమర్పయామీ అయిపోయాయి. గతంలో ఈ భూముల విషయంలో ప్రభుత్వానికి మేము చిలక్కి చెప్పినట్లు చెప్పాం, ఆందోళనలు చేశాం. మేము ఆందోళనలు చేస్తే మాపై కేసులు పెట్టారు. కాకినాడలో భూముల విషయమై రైతులు ఆందోళనలు చేస్తే, రాజమండ్రి జైల్లో పెట్టారు. మేము జైళ్లకు వెళ్లి చూసి రావాల్సిన పరిస్థితి వచ్చింది. ఇంత మొండిగా, నియంతృత్వంగా, ఈ ప్రభుత్వం ప్రజల భూములను, గ్రామాలు ఖాళీ చేయించి పేద ప్రజల పొట్టకొట్టి పారిశ్రామిక వేత్తలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 'సెజ్'ల పేరుతో అప్పజేప్పారు. భవిష్యత్ తరాల కోసం భూములను రక్షించుకోవాల్సిందిగా ఈనాడు రఘువీరారెడ్డి గారు చెపుతున్నారు. కానీ, మేం గత ఏడు సంవత్సరాలుగా ఇదే విషయాన్ని చెపుతున్నాం. ఈ ప్రభుత్వానికి నిన్న ఎన్నికల ఫలితాలు వచ్చినాక ఇప్పుడు గుర్తుకు వచ్చింది. నేను ఎందుకు చెపుతున్నానంటే , కూకట్‌పల్లిలో ట్రక్ పార్కింగ్ లాంటి బంగారం లాంటి భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీకి ఇచ్చారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్ నిమిత్తం మీరు ఇస్తే ఒప్పుకోవచ్చు కానీ, మీరు రియల్ ఎస్టేట్ వారికి ఇచ్చారు. గాంధీ మెడికల్ కాలేజీ భూములు డి.ఎల్.ఎఫ్. కంపెనీ వారికి ఇచ్చారు. ఈ రకంగా ప్రభుత్వ భూములను ఇస్తున్నారు. నిన్నటి ఎన్నికల ఫలితాల తరువాత ప్రభుత్వం మనసు మార్చుకొని ముందుకు వచ్చినందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ భూముల విషయంలో మీరు హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. భవిష్యత్ ప్రజల అవసరాల కోసం ఈ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత

మనందరిపైనా, శాసన సభ పైనా ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం భేషజాలకు పోకుండా ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, గత ఆరు రోజుల నుండి ఈ సమస్యపై సభ వాయిదా పడుతోంది. అధికార పక్షంలో ఉన్న మంత్రులు, ప్రతిపక్షంలో ఉన్నా వారు దాదాపు ఐదు పర్యాయాలు సభకు ఎన్నికై ఇక్కడకు వచ్చి కూర్చొన్నారు. సభా సమయం వృధా అవుతోంది. ప్రతిపక్ష పార్టీలు జె.ఎల్.సి. గానీ, హౌస్ కమిటీ గానీ వేస్తే గానీ మేము అంగీకరించమని మొదటి నుండి చెపుతూ వస్తున్నారు. కానీ, నేడు ప్రతిపక్షాల వైపు నుండి ఒక మెట్టు దిగివచ్చి, మీరిచ్చిన స్టేట్‌మెంట్‌పై చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. కానీ, సభలో చర్చించడం వల్లే ఈ సమస్య పరిష్కారం కాదు కాబట్టి మనం సమగ్రంగా, లోతుగా చర్చించాలంటే, ఎక్కడెక్కడ అన్యాయంగా, అక్రమంగా భూముల కేటాయింపులు జరిగాయో అవన్నీ బయటకు రావాలంటే జె.ఎల్.సి. గానీ, హౌస్ కమిటీ గానీ వేయాలని కోరడం జరిగింది. దీనికి అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ఇంతకు ముందు మంత్రి గారు మాట్లాడినప్పుడు, ఒక పేషెంట్ డాక్టర్ గారి దగ్గరకు వచ్చినప్పుడు పరీక్షలు నిర్వహించకుండా ఆపరేషన్ ఎట్లా చేస్తారని అన్నారు. కానీ ఏ పేషంట్ అయినా డాక్టర్ దగ్గరకు వెళ్లినప్పుడు నాకు ఫలానా జబ్బు ఉంది, తొందరగా ఆపరేషన్ చేయండి, తొందరగా ఆపరేషన్ చేయండి అని వెళతాడు. పరీక్షలన్నీ చేసిన తరువాత మందుల ద్వారా జబ్బు నయం కాకపోతే, తప్పనిసరిగా ఆపరేషన్ చేస్తామని చెప్పి డాక్టర్ గారు చెపుతారు. తప్పనిసరిగా ఆపరేషన్ చేస్తామని డాక్టర్‌గారు చెప్పిన తరువాతే వైద్యం చేయించుకోవడం జరుగుతుంది. అందుకే మేము కూడా అదే అడుగుతున్నాం. చర్చల ద్వారా ప్రభుత్వం నుండి సరైన సమాధానం రానప్పుడు, హౌస్ కమిటీ వేయాలని మేం డిమాండ్ చేసే హక్కు ఉంది. ఆ విధంగా అడిగే హక్కు ఉన్నది సార్. వేయాల్సిన బాధ్యత మీపై ఉంది. ఈ రకంగా సానుకూలంగా మీరు ముందుకు రావాలి. మీరు పాలసీపై అంటున్నారు. భూ కేటాయింపుల విషయంలో మీ పాలసీ సరిగా లేదు. మీ పాలసీ తప్పులు చేసింది కాబట్టే పాలసీ మీదే మీరు స్పందించాలని మేము అడుగుతున్నాం. ముఖ్యమంత్రి గారు పాలసీపై చర్చిస్తామని అంటున్నారు. ఈ పాలసీ మీ ప్రభుత్వానిదే కదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రంగారెడ్డి గారు ముగించండి. మీకు ఏ కారణం చేత ఎక్స్‌ట్రా సమయం ఇవ్వాలో చెప్పండి. పాలసీలపై ఇప్పుడు మీరు మాట్లాడితే ఎట్లా ?

శ్రీ జూలకంటి రంగారెడ్డి :దయచేసి మీరు మొండి పట్టుదలతో ఉండకండి. జె.ఎల్.సి. కానీ, హౌస్ కమిటీ గానీ వేయడానికి ముందుకు రండి. దీనికి ఢిల్లీ వారి పర్మిషన్ తీసుకోవాలా? ఢిల్లీ పర్మిషన్ తీసుకోడానికి యునానిమస్‌గా తీర్మానం చేసి మీరు పంపిస్తారా?

MR.DEPUTY SPEAKER: Leave it at that. You should utilize the opportunity given to you in a proper manner.

ఉ.9.40

శ్రీమతి వంగా గీత (పిఠాపురం) : థేంక్యూ సార్. ఇదే అంశాన్ని గత మూడు రోజులుగా చెప్పిందే చెప్పడం జరుగుతోంది. ఇక్కడ మనం పరిశీలించినట్లైతే ప్రభుత్వాన్ని కమిటీ వేయమని ప్రామిస్ చేయవలసిందిగా డిమాండు చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. భూములకు సంబంధించిన విషయాన్ని మరొకసారి

తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇక్కడ తమరు ఇచ్చిన ఎజెండాలో ఒక్క హైదరాబాదుకు చెందిన భూములకు సంబంధించి మాత్రమే ఉంది. కాని మొత్తం అన్ని ఎస్.ఇ.జెడ్స్‌కు సంబంధించిన అంశాలు చాలా ఉన్నాయి. ఏది ఏమైనా ఈ భూములకు సంబంధించి ప్రజలలో చాలా అపోహలున్నాయి. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రైవేటు వారికి భూములను ధారాదత్తం చేస్తున్నారని, దాని వల్ల ప్రభుత్వ సంపదంతా కొల్లగొట్టబడుతోందని ప్రజలు అపోహ పడుతున్నారు. కాబట్టి వారి అపోహలను తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిశీలించాల్సిన అవసరం వుంది.

మనం సాధారణంగా గ్రామాలలో ల్యాండ్ లెస్ పూర్‌ని చూస్తూ వుంటాం. అలా భూములు లేని పేదలకు ప్రభుత్వం భూములను ఇవ్వాల్సి ఉంది. అయితే, ల్యాండ్ లెస్ పూర్ అని భూములను అవసరానికి మించి ఇస్తూ పోతుంటే ల్యాండ్ లెస్ ప్రభుత్వం అయిపోతుంది. కాబట్టి, ప్రభుత్వ భూములను పేదలకు కేటాయించడంలో అవసరానికి మించకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవాలి సార్. మరొక విషయం సార్. ఈ విషయంలో చర్చ తప్పనిసరిగా జరగాలి. చర్చ జరగకుండా హౌస్ కమిటీయో, మరో కమిటీయో వేసినందు వల్ల ఉపయోగం లేదు. కాబట్టి చర్చకు అందరూ ఒప్పుకోవాలి. ఆ తర్వాత దాని ద్వారా వచ్చే ఇన్‌పుట్స్‌ని బట్టి ప్రభుత్వం హౌస్ కమిటీయో, మరోటో వేయాలి సార్.

చివరిగా మా జిల్లాకు సంబంధించిన ఒక విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తాను సార్. గత 4 సంవత్సరాల క్రితం క్రిస్టియన్ మైనారిటీస్‌కు సంబంధించి ఒక కమిటీ వేయడం జరిగింది సార్. హౌస్ కమిటీ అన్ని అంశాలను స్వయంగా పరిశీలించిన తర్వాత కొన్ని సూచనలు, సిఫారసులు చేయడం జరిగింది. అయితే, ఆ హౌస్ కమిటీ చేసిన సూచనలు, సిఫారసులు ఒక్కటి కూడా అమలు చేయబడలేదు. అందుచేత యింకా ఆ క్రిస్టియన్ మిషనరీ భూములన్నీ కూడా అన్యాక్రాంతం అవుతూనే వున్నాయి. కాబట్టి, హౌస్ కమిటీలు వేసి, అవి సిఫారసులు చేస్తే, ఆ సిఫారసులన్నీ పకడ్బందీగా అమలయ్యే విధంగా, అందులో జరిగిన అవకతవకలను, లోపాలను సవరించే విధంగా తగు చర్యలను తీసుకోవాల్సి వుంది. ఈ భూముల విషయంలో తప్పనిసరిగా చర్చ జరగాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రోడ్లు, భవనాల శాఖ మంత్రి) : అధ్యక్షా, నేను డిబేట్‌లోకి, ఇతర పక్షాలు మాట్లాడిన విషయాల జోలికి పోను. ప్రస్తుతం సమస్య ఏమిటంటే, డిబేట్ జరగకుండా జె.ఎల్.సి.ని వారు డిమాండు చేయడం గురించి దానికి ప్రభుత్వం ఒప్పుకోదు. ఇలాంటి సంప్రదాయం గతంలో ఎన్నడూ లేదని రెవిన్యూ మినిస్టరు గారు చెప్పారు. ప్రభుత్వం పదే పదే చెబుతున్నది కూడా అదే. సభ కంటిన్యూస్‌గా నడుస్తుంది. ప్రభుత్వం మాత్రం ఇది ఉండచ్చు, మరోటి వుండచ్చు. మరో ప్రభుత్వం రావచ్చు. ప్రభుత్వం ఏదైనా కావచ్చు, కాని సభ మాత్రం ఎప్పటికీ ఉంటుంది. ఒక చెడ్డ సంప్రదాయాన్ని పెట్టడం అన్నది కరెక్టు కాదన్నది ప్రభుత్వ ఆలోచన.

ఒక లెజిస్లేటివ్ కమిటీ డీటెయిల్స్‌లోకి వెళ్లాలి అనుకునేది ఎప్పుడు అని నేను అడుగుతున్నాను. మీరు కనీసం చర్చిస్తే బాగుంటుంది. అందుకే మీరు చర్చించమని, మాట్లాడమని అడిగితే మీరు చాలా విషయాలు మాట్లాడుతున్నారు. కాని దానిని చర్చలో ఎందుకు మాట్లాడరు? అలా మాట్లాడండి, ఆ విధంగా మాట్లాడితే, ఇక్కడే మీకు ప్రభుత్వం తరఫున అవసరమైన ఇన్ఫర్మేషన్ వస్తే , మీరు కోరినటువంటి డిమాండును అంగీకరిస్తే

అసలిక మీకు జె.ఎల్.సి యొక్క అవసరం ఏముంటుంది? జె.ఎల్.సి యొక్క అవసరం ఉండదు కదా? జె.ఎల్.సి అన్నది ఏ స్టేజిలో వేస్తారండీ? ప్రభుత్వానికి, ప్రతి పక్షాలకి మధ్యన కొన్ని అంశాల మీద ఇంకా ఫర్దర్ ఇన్ఫర్మేషన్ శోధించడానికి అవకాశం, అవసరం వుంది అన్న సమయంలో అలాంటి డిమాండు వస్తే ప్రభుత్వం అంగీకరిస్తే అర్థం వుంటుంది. ఊరకనే జె.ఎల్.సి అన్నది వేయడం ఇదేదో తప్పించుకోవడానికి మనం చేస్తున్న యాక్షన్‌లా కనిపిస్తున్నది తప్ప, నిజంగా యిప్పుడు జె.ఎల్.సి కావాలని అడగవలసిన సందర్భం వుందా? బయట వారు ఏదో అనుకుంటున్నారు అంటున్నారు. ఆ అనుకునే వారైనా మనని తప్పకుండా అర్థం చేసుకుంటారు. మీరు ప్రభుత్వాన్ని డిబేట్ గురించి అడిగారు. ప్రభుత్వం డిబేట్ పెట్టేందుకు సిద్ధంగా వుంది. అవసరమైన స్టేట్‌మెంట్ కూడా ఇచ్చింది. అదే కాదు, మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ కానటువంటి విషయాలను కూడా చర్చించుకుందాం. ఆ విధంగా మీరు చర్చించండి. సభలో మంత్రులు కూడా అవకాశం ఉంటే సమాధానం యిస్తారు. మీకు ఇక్కడే జవాబు వస్తుంది. అలా జవాబు రాని సందర్భంలో, మీరు శాటిస్‌ఫై కాని సందర్భంలో , ఇంకా కొన్ని అంశాలలో డెప్త్‌లోకి పోయి స్టడీ చేయాల్సిన అవసరం ఉంటే, అప్పుడు మీ డిమాండును మళ్లీ ఫర్దర్‌గా తీసుకురావచ్చని, అప్పుడు ప్రభుత్వం దానిని పరిశీలించడానికి అవకాశం ఇస్తామని చెబుతున్నప్పటికీ మీరు ముందే చెప్పండి అంటే ఎలాగండీ?

ఈ విధమైన ఈ సంప్రదాయాన్ని మనం పెట్టడం కరెక్టా? మెయిన్ అపోజిషన్ లీడరు దీనికి స్పందించాలని కోరుతున్నాను. ఇలాంటి సంప్రదాయాలూ పెడితే ఫ్యూచర్‌లో ఇక సభ నడిచే ప్రశ్నే లేదు. సభలో మనం నెలకొల్పుకున్న సంప్రదాయాలకు ఇక అర్థమే వుండదు. కాబట్టి, ఈ విధంగా చేయడం కరెక్టు కాదని వారికి మనవి చేస్తున్నాను. దీనికి మెయిన్ అపోజిషన్ స్పందించాలి. వారిని డిమాండులో పార్టిసిపేట్ చేయమనండి. తర్వాత అవసరమైన డిమాండు వస్తే అప్పుడు చూస్తామని ప్రభుత్వం ఎలాగూ చెబుతున్నది. అది ఇక్కడ పరిష్కారం కాకపోతే ఇంకా శోధించాలని, అవసరం ఉందని భావిస్తే తప్పకుండా తర్వాత ముందుకు వెళ్లవచ్చు. అంతేగానీ, వారు ఈ విధంగా ఊరికేనే వాదించడం, మొండిగా వాదించడం అన్నది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: We should not go into a debate, already prefixed on a particular issue. The debate should be very open. It is not proper. (తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

(Interruptions from Sri P.Keshav)

This is not proper. Why are you getting so agitated?. He has appealed to all of us to follow certain procedures. Please sit down.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ان لوگوں نے انٹرنیشنل ایرپورٹ کے پاس ہماری مسجدِ عمر فاروقؓ کو شہید کرکے وہاں پر ہوائی جہازوں کا رنوے بنایا تھا، لیکن اس ہاؤز میں تیقن دینے کے باوجود ابھی تک ان لوگوں نے اس مسجد کی دوبارہ تعمیر نہیں کی۔

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఇప్పుడే రఘు వీరారెడ్డి గారు అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఉండే విషయాలు చెప్పారు. అందులో ' బ్రాహ్మణీ ఇన్‌ఫోటెక్కే ' కాకుండా అదర్ ఎస్.ఈ. జెడ్స్ యిన్ ది స్టేట్ అని యిస్తే మంత్రి గారు యిచ్చిన సమాధానంలో వారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో చూసినట్లైతే ఓన్లీ ' బ్రాహ్మణీ ఇన్‌ఫోటెక్ ' గురించే మాట్లాడారు.

రెండవ విషయం ఇక్కడ ఈ రోజు రెవిన్యూ మినిస్టరు గారు మాట్లాడుతూ భూములకు చాలా స్కేర్‌సిటీ ఉందనీ , డబ్బులు పోయినా మళ్లీ సంపాదించగలుగుతాం గాని, భూములను మాత్రం సంపాదించలేమని, కాబట్టి దీనిపైన మనం జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అయితే వారు ఇంకోమాట కూడా చెప్పారు. అది పాలసీకి సంబంధించిన విషయమనీ, తాము పాలసీ మేటర్‌గా తీసుకువస్తామనీ, ఈ విషయమై అందరితో మాట్లాడుతున్నామనీ అన్నారు. ఇచ్చిన ల్యాండు కూడా ఏ విధంగా ఉపయోగించాలి? ఏమేమి చేయాలన్న దాని గురించి వారు మాట్లాడారు. వారి మాటలతో మేం పూర్తిగా ఏకీభవిస్తున్నాం. పాలసీ గురించి డిస్కస్ చేయండి. మీ క్యాబినెట్‌లో డిస్కస్ చేసి తీసుకుని రండి. అది బాగుంటే మేం కూడా దానిని సమర్థిస్తాం. కాని ఇక్కడ ఇది పాలసీ మేటర్ కానే కాదు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఎంత టైం మాట్లాడినా మీరు పాలసీ మేటర్ అంటూ మాట్లాడుతున్నారు.

ఇక్కడ మనకు క్లియర్ కట్‌గా తెలుస్తూనే వుంది. ఇక్కడ ఒక లక్షా 20 వేల ఎకరాల పైన భూమిని , ఎస్.ఇ.జెడ్‌లకు గాని, రియల్ ఎస్టేట్‌కు గాని మీరు ధారాదత్తం చేశారు. మరో ప్రక్క మీరు వాటన్నిటికీ కూడా ప్రభుత్వ భూములనే ఇచ్చారు. మరో ప్రక్క రైతుల భూములను కూడా తీసుకున్నారు. ఎప్పుడో ఎన్నో సంవత్సరాల నుండి డిస్ప్యూట్స్‌లో ఉన్న భూములను కూడా ఇచ్చారు. అలాగే, వక్ఫ్ బోర్డ్ ప్రాపర్టీలను, ఎండోమెంట్ ప్రాపర్టీస్‌నీ ఇచ్చారు. చివరకు చర్చి భూములను కూడా. ఆ విధంగా ల్యాండ్ గ్రాబింగ్ జరిగే పరిస్థితి వచ్చింది అధ్యక్షా. మా మిత్రులు చెప్పినట్లుగా శ్మశాన భూములను కూడా ఆక్రమించే పరిస్థితిలోకి ప్రభుత్వం వచ్చింది. నేను ప్రభుత్వాన్ని అడిగేది ఏమంటే, ఇక్కడ పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం చేశారని చాలా స్పష్టంగా మేం చెబుతున్నాం. ప్రాథమిక సాక్ష్యాధారాలనన్నిటినీ కూడా మీకు మేమిచ్చాం. ఈ రోజు ఎమ్.ఆర్. ప్రాపర్టీస్ విషయం కోర్టులో కూడా టేకప్ చేశారు. మీరు రహేజా గురించి యాక్షన్ తీసుకుంటామని ఏదో మాట్లాడుతున్నారు. ఆ రోజు రహేజా కోర్టుకు వెళితే, వాళ్లు స్టే ఇచ్చారు. ఆ విధంగా కావాలని కాలం గడుపుతూ ఉంటే మీ ప్రభుత్వం ఏ మాత్రం కూడా స్టే ని వెకేట్ చేయించే విధంగా శ్రద్ధ తీసుకోలేదు. మీరు ఆ స్టేలను వెకేట్ చేయించి, దోషులను శిక్షించే విధంగా మీరు, మీ ప్రభుత్వం ఏ మాత్రం యాక్షన్ తీసుకునే పరిస్థితిలో లేరు. అందుకే శ్రద్ధ తీసుకోలేదు. నేను డీటైల్సులోకి పోతే చాలా మాట్లాడాల్సి వస్తుంది. చాలా టైం పడ్తుంది కాబట్టి నేను డీటైల్సులోకి పోవడంలేదు. నేను సాక్ష్యాధారాలను గురించి మాత్రమే చెబుతున్నాను తప్ప సబ్జెక్ట్‌లోకి పోవడం లేదు.

అసలు మేం ఎందుకు చెబుతున్నాం అంటే , ఇక్కడ వారు ఒక సామెత చెప్పారు. ' గుర్రాన్ని వెనుక కడితే బండి లాగుతుందా? ముందర కడితే లాగుతుందా? ' అని కూడా మాట్లాడారు. నేను హౌస్ కమిటీ వేయాల్సిందిగా అడితే, మీరు ప్రిసిడెంట్స్ ఎక్కడున్నాయని మమ్మల్ని అడుగు తారాండీ? పార్లమెంట్‌లో ఒక సెషన్ పూర్తిగా ' 2 జి స్పెక్ట్రం ' పైన అన్ని రాజకీయ పార్టీలూ ఆందోళన చేశాయి. అదే సిచ్యుయేషన్ ఇప్పుడు ఇక్కడ ఈ హౌస్‌లో ఉంది. అప్పుడు అక్కడ పార్లమెంట్‌లో అన్ని రాజకీయ పార్టీలూ కూడా ఆందోళన

చేసినప్పుడు, ఢిల్లీలో యు.పి.ఏ. గవర్నమెంట్ ముందు బుకాయించింది, చివరకు దిగిరాక తప్పలేదు. దిగి వచ్చి చర్చ లేకుండా అక్కడ జె.పి.సి వేసే పరిస్థితికి రావడం జరిగింది.

ఉ.9.50

కడకు దిగిరాక తప్పలేదు. దిగి వచ్చి చర్చే లేకుండా నేరుగా చాలా స్పష్టంగా అక్కడ జెపిసి వేసే పరిస్థితికి వచ్చారు. సేమ్ ఇష్యూ అని అంటున్నారు, కొంత మంది కామెంట్ చేస్తున్నారు . తెలుగుదేశం పార్టీ హయాంలో యస్ఇజడ్ లకు ఇచ్చిన భూముల మీద కూడా మీరు సమీక్ష చేయండి. ఇప్పటికే 22 ఎంక్వైరీలు వేశారు, మేము కాదనడం లేదు. ఆ రోజు మీ ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశారు, 22 ఎంక్వైరీలు చేసి అన్నీ క్లియర్ చేశారు. ఆ రోజు మేము పెట్టినటువంటి కండిషన్స్‌ను సరళీకృతం చేసి మళ్లీ ఇచ్చే పరిస్థితికి వచ్చారు మీరు. ఇంకా ఆ కండిషన్స్‌ను లిబరలైజ్ చేశారు మీరు. ఈ రోజు ఇన్‌కమ్ ట్యాక్స్‌లో Quid pro quo వుందని చాలా స్పష్టంగా అసెస్ చేశారు. చాలా క్లియర్‌గా వాళ్లు ఒప్పుకున్నారు. Prima facie establish అయింది, Prima facie establish అయిన తర్వాత మీరింకేమి డిస్కస్ చేస్తారండీ? ఓ.కె., అన్ని డిస్కషన్స్ ఒకటి, రెండు గంటల్లో అవుతాయా? అందుకే జెయలిసి వేయండని మేము అంటున్నాం . ఇంతకు ముందు తెలుగు భాషకు సంబంధించి ఒక జెయలిసి వేశారు . మీకు అధికారం వుంది . అక్కడ Joint Parliamentary Committee వేసినపుడు, అదే మాదిరిగా ఇక్కడ Joint Legislative Committee వేయడానికి వీలు లేదని చెప్పడానికి అవకాశం లేదు. అందుకనే మిమ్మల్ని జెయలిసి వేయమన్నాం .

ఈ రోజు ఓవైసీ గారు చెప్పారు. వక్ఫ్ బోర్డు ఆస్తులన్నీ అన్యాక్రాంతమై పోయాయని, దుర్వినియోగం అయ్యాయని చెప్పారు. కొన్ని వేల ఎకరాలను ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చింది. ఆ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే బదులు ఆ వక్ఫ్ బోర్డుకైనా ఇస్తే, కనీసం ఆ వక్ఫ్ బోర్డులోనైనా కొంత satisfaction వుంటుంది. వాళ్ల భూమి వుంది, డిస్ప్యూట్ వుంది . ఎక్కడైతే డిస్ప్యూట్ వుందో ఆ భూమిని వక్ఫ్ బోర్డుకు ఇవ్వండి, వక్ఫ్ బోర్డుకు ఇవ్వాలంటే మాత్రం మీరు ఇవ్వలేరు. ఆ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తారు, ప్రభుత్వ ఆస్తులను మీ ఇష్టమొచ్చినట్లు ఇస్తున్నారు.

అధ్యక్షా, ఈ రోజు దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అవినీతిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పొలిటికల్ మాఫియాలు తయారవుతున్నాయి. ఇక్కడ జరిగిన అవినీతి డబ్బులు తీసుకపోయి, నిన్న కూడా చూశారు అధ్యక్షా, ఎలక్షన్స్‌లో ఒక్కొక్కరు రూ.10 కోట్లు, రూ.20 కోట్లు ఖర్చు పెడుతున్నారంటే ఎంత దారుణంగా ఈ రాష్ట్రంలో పరిస్థితి తయారైందో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. నేను స్పష్టంగా చెబుతున్నదేమంటే – ఈ భూముల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి, అవినీతి జరిగింది . ఈ భూములన్నీ కూడా యస్ఇజడ్ లకు ఇస్తారు, బెంగుళూరులో Quid pro quo లో పెద్దపెద్ద కాంప్లెక్సులు , రూ.400 కోట్లు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఇదొక్కటే కాదు, ఈ రోజు మీరు యస్ఇజడ్ లు ఇస్తారు, ఆ యస్ఇజడ్ ల పేరుతో Quid pro quo లో రూ.750 కోట్లు తీసుకొచ్చి పేపర్లలో గానీ, సిమెంట్స్‌లో గానీ ఇన్వెస్ట్ చేసే పరిస్థితి వచ్చింది.

MR. DEPUTY SPEAKER: Chandrababu Naidu garu, what is the point?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడుః వాస్తవాలు చెబుతున్నాను, ఎందుకు ఈ ప్రభుత్వం భయపడుతోందని అడుగుతున్నాను. మీ చేతగాని తనంతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు, రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పరిస్థితికి వస్తున్నారు మీరు, అదే మా ఆవేదన. ఎవరు తప్పు చేసినా కరెక్ట్ చేయాలి. నేను అందుకే చెప్పాను, తెలుగుదేశం పార్టీ హయాంలో మేము ఇచ్చిన భూముల విషయాన్ని కూడా ఈ జెయలసి లో పెట్టండి, డిస్కస్ చేయండి, ఇప్పుడు ఇచ్చిన భూముల విషయాన్ని కూడా డిస్కస్ చేయండి, ఎవరు తప్పు చేసినా పనిష్ చేసే పరిస్థితి రావాలి. ఈ రోజు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అధ్యక్షా, నేను ఒకటే మిమ్ములను అడుగుతున్నాను. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని ప్రతి ఒక్కరూ రాజకీయ నాయకులను అసహ్యించుకునే పరిస్థితికి వస్తున్నారు, మనమందరమూ కూడా అపహాస్యమయ్యే పరిస్థితికి వస్తున్నాం, అందుకే దీన్ని కరెక్ట్ చేయవలసిన అవసరం వుంది. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ఈ శాసన సభకు ఉంది. అదే మాదిరిగా రైతులకు అన్యాయం జరిగినప్పుడు వారికి అండగా నిలువవలసిన బాధ్యత ఈ అసెంబ్లీకి వుంది. అందుకే చర్చ వద్దు, ఒకరి మీద ఒకరు ఇది చేసుకోవడం కాదు . మీకు అధికారం వుంది, మీరు ఒక జెయలసి ని వేయండి. ఈ రోజు గవర్నమెంటులో ఉన్నది మేము కాదు. అధ్యక్షా, ఈ రోజు మీరు ఆలోచించవలసిందేమంటే, స్పీకర్‌గా మీ మీద ఒక బాధ్యత వుంది . ఆరు రోజులైంది, ఆరు రోజులైనా ఇంకా సమస్య పరిష్కారం కానప్పుడు మీకుండే విస్తృతాధికారాలను ఉపయోగించి ఒక జెయలసి వేయండి. మొత్తం డిస్కస్ చేద్దాం, టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టండి . ఈ రోజు అన్నీ కూడా ఇక్కడ డిస్కస్ చేయలేం కాబట్టి, హౌస్ సజావుగా జరగాలంటే, రాష్ట్ర ప్రజానీకానికి న్యాయం జరగాలంటే, ఏవైతే అవకతవకలు జరిగాయో అవన్నీ కరెక్ట్ చేయవలసిన బాధ్యత మనందరి పైనా వుంది. దీనికి మీ విస్తృతాధికారాలు ఉపయోగించుకుని జెయలసి వేయవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: First of all I want to clarify that the adjournment motion must be definite and must be related to a specific instance or subject. The adjournment motion that all of us are referring here has more than 3 different subjects involved in it. The reason why I am mentioning that is because repeatedly you are raising only why the statement given by the Minister related to particular Company only. It is very categorical that an adjournment motion can be raised only on one definite subject. Let us leave it at that.

SRI P. KESHAV: The definite subject is same not Brahmini. Please read out once again. I beg you to read out.

MR.DEPUTY SPEAKER: Leave it at that. I am saying that it should be related to specific subject.

SRI.P.KESHAV: We have given it to the Chief Minister. మేము ఇచ్చిన దాన్ని కూడా మీరు ప్రభుత్వానికి అనుకూలంగా చేస్తే ఎలా? మీరు మా రెస్క్యూ కి రావాలి సార్.

MR.DEPUTY SPEAKER: Yes Minister for Revenue.

శ్రీ యన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామికీకరణ జరగాలనే సత్సంకల్పంతో గత ఆరేడు సంవత్సరాలుగా మేము భూములు కేటాయించడం జరిగింది. ఏవైనా పొరపాట్లు

జరిగి వుంటే ఏ వ్యక్తి మీదో వేయడానికి మేము రెడీగా లేము . మాదంతా జాయింట్ రెస్పాన్సిబిలిటీ. ఒకరి మీద ఒకరు చేయడానికి, ఆపాదించుకోవలసిన అవసరం లేదు. గతంలో గానీ, నిన్న గానీ, ఈ రోజు గానీ, రేపు గానీ ఏ నిర్ణయాలు తీసుకున్నా కూడా, కేబినెట్‌లో తీసుకున్నటువంటి నిర్ణయాలను ఇక్కడ గుర్తుకు తెస్తున్నాను. మీరు ఎవిడెన్స్ ఉందని అంటున్నారు. దయచేసి డిస్కస్ చేయండి.

SRI P. KESHAV : We have given it to the Chief Minister.

శ్రీ యన్. రఘువీరారెడ్డిః నేను అంటాను, డిస్కషన్ అన్నదే లేకుండా చేయడానికి మాకు సచివాలయం వుంది, సెక్రటేరియట్ వున్నది . అక్కడ ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలో, ఏ మేరకు తీసుకోవాలన్నది అక్కడ తీసుకుంటాం . మేము చేసింది ప్రతి ఒక్కటీ కూడా పారదర్శకంగా చేశామని అనుకుంటున్నాం. మేము పూర్తిగా నమ్ముతున్నాం, అలా కాదని మీరంటున్నారు. మీరు డిస్కస్ చేయండి. ఎస్టాబ్లిష్ చేయండి, ఎస్టాబ్లిష్ చేసిన తర్వాత ఇందులో తప్పులు జరిగాయని గవర్నమెంటుకు చెప్పండి. ప్రపంచానికి తెలియనీయండి, మమ్మలను కూడా కన్విన్స్ చేయండి. ఏడు సంవత్సరాలుగా మా ప్రభుత్వాన్ని చూశారు, మీ మాదిరిగా మొండిగా పోయిన ప్రభుత్వం కాదు మాది. మా మీద మేమే సిబిఐ ఎంక్వైరీలు, న్యాయ విచారణ వేసుకున్న ప్రభుత్వం మాది. మా మీద మేమే వేసుకున్నటువంటి సిబిఐ ఎంక్వైరీలు గానీ, న్యాయ విచారణలో గానీ అన్నింటిలో కూడా మేము పరిశుద్ధంగా వున్నామని వాళ్లు కితాబు ఇచ్చినటువంటి పరిస్థితి వుంది. మేము భయపడాల్సిన అవసరం లేదు. నిజానికి మేము కన్విన్స్ అయి ఇదే హౌస్‌లో గత ఏడు సంవత్సరాలలో అనేకమైన ఎంక్వైరీలు వేశాం . ఇప్పుడు కూడా మేము వెనక్కి పోయేది లేదు. అవినీతి గురించి ఎంతో బాధాతప్త హృదయంతో మాట్లాడారు ప్రతిపక్ష నాయకులు . ఈ అవినీతికి పేటెంట్ అధికారం ఎవరికి వుందో కూడా మాట్లాడుకుందాం, మనకేమీ అభ్యంతరం లేదు. ఎవరికి ఆ పేటెంట్ హక్కు వుందో కూడా మాట్లాడుకుందాం . మా రోజు చర్చకు వెనక్కి పోవడమంటే ... ఎందుకో మీరు భయపడుతున్నారు .

ఉ.10.00

ఎందుకు భయపడుతున్నారు? చర్చకు మేము రెడీగా ఉన్నాము. చర్చ జరిగిన తరువాత ఎంక్వైరీలు. చర్చ జరగకుండా ఎంక్వైరీలు వేయమంటే ఎలా? 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నవారు మంచి ఉదాహరణలు తీసుకోవాలి. మొన్న పార్లమెంట్‌లో 20 రోజులు సభను స్తంభింప చేశారని అందుకోసం మేమూ స్తంభింప చేస్తామని అంటే ఏమిటి అధ్యక్షా?
I

(కొంత మంది టిడిపి ఎమ్ఎల్ఏలు వెల్ వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు. )

లక్ష ఎకరాలా, రెండు లక్షల ఎకరాల ఎందుకు, ఏమిటి అనేది మీరు చెప్పక ముందే, జ్యుడిషియస్ అలాట్‌మెంట్ చేయాలన్నది మేము నెల రోజుల క్రింద నిర్ణయం తీసుకొన్నాము. దీని గురించి గత నెల 14వ తేదిన మా అధికారులకు కూడా చెప్పాము. దాని గురించి పాలసీలో డ్రాఫ్ట్ తెచ్చిన తరువాత చెబుతాము. తప్పులు జరిగిన వాటి గురించి మాట్లాడండి. తప్పకుండా వాటికి సమాధానం ఇస్తాము. అంతేకాని చర్చ జరగకుండా ఎంక్వైరీలు, హౌస్ కమిటీలు వేయడం సాధ్యం కాదు. అనేకమైన ఇష్యూస్ ఉన్నాయి. చర్చను

మీరెందుకు అడ్డుకుంటున్నారు? నాకు తెలియక అడుగుతున్నాను అసెంబ్లీ ఎందుకు అధ్యక్షా? ఒక బిల్లు కాని, ఒక ఇష్యూ కాని ఒక అంశం కాని చర్చించడానికి కదా. చర్చించిన తరువాత ప్రభుత్వం సమాధానం చెప్పాలి కదా. ఈ విధంగా బ్లాక్‌మెయిల్ చేయడమో, మొత్తం సభను స్తంభింప చేసి ప్రజా సమస్యలు ప్రస్తావనకు రాకుండా అడ్డుకోవడం భావ్యం కాదు అధ్యక్షా. ప్రతిపక్ష పార్టీ ఘోరంగా వైఫల్యం చెందింది. Is it the way how they behave? రెండు మూడు ఇష్యూలు చర్చకు రావాలని అనుకుంటారు. ఈ విధంగా చేస్తే మీకు పొలిటికల్ మైలేజ్ కూడా రాదు. Government is very clear, without discussion we will not agree for any Committee .

MR. DEPUTY SPEAKER: Government is very clear. First discuss in the House. All of you can express your opinion. Whatever demands you want, the Government will answer to those demands.

(కొంత మంది టిడిపి ఎమ్ఎల్ఏలు వెల్ వద్దకు వచ్చి జెఎల్‌సి వేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

శ్రీ పి. కేశవ్ః . మైకు ఇవ్వండి అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: I have given you the mike and also to the Leader of the Opposition. That is the appeal made from the Government.

(కొంత మంది టిడిపి ఎమ్ఎల్ఏలు పోడియం వద్దకు దూసుకు వచ్చి జెఎల్‌సి వేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

Now the House is adjourned for half-an-hour.

( At 10-04 a.m. the House was adjourned for half-an-hour. )

మ.12.20

(The House re-assembled at 12.26 PM with the Hon'ble Deputy Speaker in the Chair.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)

MR. DEPUTY SPEAKER: All the questions are deemed to have been answered.

(Interruptions from Sri P. Keshav)

I will give you an opportunity.

## ప్రభుత్వ బిల్లు
## 2011, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు
## (ప్రవేశపెట్టబడినది)

(ON BEHALF OF HON'BLE CHIEF MINISTER) SRI M. MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION) : Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: I will give you opportunity. I will give you opportunity. Please resume your seats. Now, I will take up demands.

## 2011-2012 సం.పు వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2297,52,58,000/- under Demand No. V (5) –Revenue, Registration and Relief."

SRI MOPIDEVI VENKATA RAMANA RAO (MINISTER FOR EXCISE & PROHIBITION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 367,38,18,000/- under Demand No. VI (6) – Excise Administration."

(ON BEHALF OF CHIEF MINISTER) SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 406,49,16,000/- under Demand No. VII (7) – Commercial Taxes Administration."

(ON BEHALF OF SRI B. SATYANARAYANA) SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 121,43,64,000/- under Demand No. VIII (8) – Transport Administration."

SMT. P. SABITHA (MINISTER FOR HOME): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4178,32,95,000/- under Demand No. X (10) – Home Administration."

## కోత తీర్మానాలు
(అనుబంధం -2)

MR. DEPUTY SPEAKER: Demands moved. Cut-Motions from Sl. No. 690 to 820 are deemed to have been moved.

మ.12.30

## ప్రకటన

## సాయంత్రం స్వీకరించబోయే బిల్లుల గురించి

Re: Taking up Government Bills in the evening.

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on 25th March, 2011 and the amendments to the Bills will be received upto 5.00 PM today.

1. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2010. (L.A. Bill No. 20 of 2010)

2. The Andhra Pradesh Maritime Board Bill, 2010. (L.A. Bill No. 27 of 2010)

3. The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2011 (L.A. Bill No. 1 of 2011)

4. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2011. (L.A. Bill No. 2 of 2011)

5. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2011 (L.A. Bill No. 3 of 2011)

6. The Andhra Pradesh Horticultural University (Amendment) Bill, 2011. (L.A. Bill No. 4 of 2011)

7. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2011 (L.A. Bill No. 5 of 2011)

8. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011 (L.A. Bill No. 6 of 2011)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

శ్రీ పి. కేశవ్ : సార్, సీరియస్‌గా రఘువీరా రెడ్డి గారు ఉదయం మాట్లాడారు. బాధ్యత గల రెవెన్యూ శాఖా మంత్రి గారు సభకు హామీ ఇస్తారని లేక కేటగారికల్ స్టేట్‌మెంట్ గవర్నమెంట్ నుండి వస్తుందేమో అని అనుకున్నాము. అసలు గత ఆరు రోజులుగా సభ ఏ విధంగా జరిగిందో ఆయనకు తెలియదు. ఎందుకంటే ఎక్కువ రాజకీయాలతో బయట ప్రయత్నం చేసుకుంటున్నారు. I have to say certain things. The mood of the House is ....

MR. DEPUTY SPEAKER: You are making an effort to take the House forward? Be positive.

SRI P. KESHAV: In the same direction మూడ్ ఆఫ్ ది హౌస్ చూడకుండా, మూడ్ ఆఫ్ ది గవర్నమెంట్ ఏమిటో తెలియదు. కేబినెట్ కొలీగ్స్ పక్కన ఏమి మాట్లాడుతున్నారో, విప్స్ ఏమి మాట్లాడుతున్నారో తెలియదు. సంబంధిత శాఖా మంత్రి గారు ఏమి చెప్పారో తెలియకుండా, మేము

వెయ్యమని డ్రమెటైజేషన్ చేసుకుంటూ చెప్పారు. మేము ఇన్ని రోజుల నుండి గవర్నమెంట్‌ని ఏమి అడిగాము సార్. Especially, వారు మాట్లాడిన తరువాత సభ దృష్టికి తేవాలని మేము అనుకున్నాను.

MR. DEPUTY SPEAKER: Shall we start the debate?

SRI P. KESHAV: Yes, Sir. We will go into the debate and let them give a categorical assurance that once there is a prima facie evidence they will go for a House Committee.

MR. DEPUTY SPEAKER: We will leave it at that. We will leave it at that. మీరు అన్ని కాగితాలు పట్టుకున్నారు.

శ్రీ పి. కేశవ్ : కాగితాలు మీకిచ్చారు సార్. వీళ్లందరూ కూడా ...... రఘువీరా రెడ్డి గారు, పొద్దున ఏమి మాట్లాడారు? ఏ ఒక్క తప్పు ఉన్నా కూడా మా ప్రభుత్వం కమిటీ వేయడానికి సిద్ధంగా ఉంది అని అన్నారు. వారి సహచర మంత్రి గారిచ్చినటువంటి ఎమ్మార్ ప్రాపర్టీస్ మీద నివేదిక కూడా తెచ్చుకోలేని పరిస్థితుల్లో రెవెన్యూ శాఖ మంత్రి గారు ఉండడం బాధాకరం. వారి దృష్టికి ఇవ్వాళ ఒక విషయం తీసుకొస్తున్నాను. ఎమ్మార్ ప్రాపర్టీస్ మీద సొలిసిటర్ జనరల్

MR. DEPUTY SPEAKER: I am not going into details. No. I will not allow it. If you want to reiterate your demand you can reiterate your demand. You reiterate your demand. Or if you want to go into debate we will go into debate. Accordingly, we will revise the time of all the parties and all the members. We can go into debate.

SRI P. KESHAV: This has to come to the notice of the House.

MR. DEPUTY SPEAKER: I will not allow that. I will not permit that. Chief Whip garu, please sit down.

శ్రీ పి. కేశవ్ : సార్ ..............

MR. DEPUTY SPEAKER: I will not allow you to go into the subject. If you want to reiterate I will allow you. I will not permit that. I will not permit that. Chief Whip garu. If you want to reiterate your demand I will allow you.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

No, I will not permit that. మీరందరూ కూర్చోండి.

(ఈ సందర్భంగా కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

I will not allow you to go into details.

SRI P. KESHAV: Sir, I do not want to go into the statement of the Minister. I want to reiterate my demand.

MR. DEPUTY SPEAKER: Do you want to reiterate your demand once again?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పి. కేశవ్ : సార్, మేము పదేపదే ఆరు రోజులుగా ఈ సభలో ఎందుకు అడుగుతున్నామో బయట ప్రజానీకానికి చెప్పుకోవలసిన అవసరం ఉంది. మీరు ఈ రకంగా మధ్యలో ఆపేస్తే ఎట్లా? వాళ్లు బయటకి వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి, గంట సేపు స్పీచ్ ఇస్తే మా వెర్షన్ వెళ్లదు. మీరు దయచేసి మాకు అవకాశం ఇవ్వాలి. ఈ సమస్య మీద ఇంత తీవ్రంగా ప్రతిపక్షాలు ఎందుకు ఒత్తిడి తెస్తున్నామో తెలియవలసిన అవసరం ప్రజలకు ఉంది. ఇవ్వాళ మేము అడిగేది ఏమిటి సార్? ఈ రాష్ట్రంలో భూముల కేటాయింపుల మీద అనేక అక్రమాలు జరిగాయని మేము ఇక్కడ అడిగాము. దాని మీద చర్చ జరపమని మేము ప్రభుత్వాన్ని అడిగితే ఇంతవరకూ రిప్లై రాలేదు. ఇక్కడ తప్పు చేస్తున్నది ప్రభుత్వమో లేక ప్రతిపక్షాలో తెలియవలసిన అవసరం ఉంది. రెండు, మూడు ఎగ్జాంపుల్స్ కోట్ చేసాము. Prima facie ఉన్నవాటిని కూడా .... ఎమ్మార్ ప్రాపర్టీస్ మీద ఒక వైపు విజిలెన్స్ కమిటీ, కేటగారికల్‌గా దోపిడీ చేయబడిందని నిర్ధారించింది. సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా అంటే భారత రాజ్యాంగంలో అత్యున్నతమైన న్యాయవ్యవస్థలో ఒక ఉన్నతస్థాయి గల వ్యక్తి ఈ ప్రభుత్వానికి అయిదు సూచనలు చేశారు. వాటిని రద్దు చేయండి అని చెప్పారు, వాటి మీద ఇంజంక్షన్ ఆర్డర్ తీసుకోమన్నారు, క్రిమినల్ చర్యలు చేపట్టమన్నారు. ఏ ఒక్కటి కూడా ఈ ప్రభుత్వం చేయలేదు.

MR. DEPUTY SPEAKER: Leave it at that.

శ్రీ పి. కేశవ్ : సార్, ఒక్క నిమిషం. ఎందుకు అడుగుతున్నామో తెలియాలి.

MR. DEPUTY SPEAKER: No. Leave it at that. That is enough. You are going into the debate. If I allow you in this way then I will have to allow every one. You are going into the debate. Leave it at that. You are not using the opportunity given to you. This is not the right way to do it. Yes, Minister garu.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: I have given him enough opportunity. That is enough. That is enough.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, రాయలసీమలో ఒక సామెత ఉంది. " పాడిందే పాటరా పాసిపళ్ల దాసరి" అని. మాకు అర్థం అవ్వడం లేదు. ఇదేవి అలవాటు? వీళ్లు చట్ట సభకి ఎం.ఎల్.ఏలుగా వచ్చారా? Is it the way?

(Interruptions)

MR. DEPUTY SPEAKER: I have given you opportunity.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఏమనుకుంటున్నారు వీళ్లు? Is it the way? మేము చెప్పినట్లే జరగాలి అని డిక్టేట్ చేయడానికి అసెంబ్లీ అనుకుంటున్నారా, వాళ్ల పార్టీ కార్యాలయం అనుకుంటున్నారా? కుదరదు సార్ అట్లా. మీరు చెప్పినట్లు పార్టీ కార్యాలయంలో జరుగుతుందేమో కాని అసెంబ్లీలో మీరు చెప్పినట్లు జరగాలంటే కుదరదు. కొన్ని పద్ధతులు ఉన్నాయి, కొన్ని సాంప్రదాయాలు ఉన్నాయి. ఆ విధంగా జరుగుతుంది. రెవెన్యూ శాఖా మంత్రిగా నేను ఏమి చెయ్యాలో ఈ రోజు కేశవ్ దగ్గర నుండి నేర్చుకోవాలేమో. రామ్మా! సాయంకాలం రా! నా ఛేంబర్‌కి రా !

(Interruptions)

MR. DEPUTY SPEAKER: I have given you opportunity.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, ఈ రోజు వీళ్లు చర్చకు రెడీగా లేరు. నేను చెబుతున్నాను. మేము కమిటీలు వేయమని కాని, సభా సంఘం వేయము అని కాని అనలేదు. వేస్తామని చెప్పజాలము. చెప్పము కూడా. చర్చ జరిగిన తరువాత వాళ్లు ఎస్టాబ్లిష్ చేసే విషయాల అవసరాన్ని బట్టి we will take a decision. వాళ్లు చర్చకు ఎందుకు వెనకాడుతున్నారు? ఇవతల ఇంకొక వెర్షన్ వస్తే ...........

(INTERRUPTIONS CONTINUED)

MR. DEPUTY SPEAKER: Please go back to your seats. Please go back to your seats.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : డెమాక్రసీలో ఇది ఏమిటి సార్? చర్చ అంటే కాయిన్‌కి రెండు వైపులా రావాలి.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: I cannot see even the Minister.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అది తప్పు అవుతుంది. ప్రజలకు సంబంధించి ఒక్క అంశం కూడా రానివ్వకుండా అడ్డుపడుతున్నారు. ప్రజా హంతకులుగా వాళ్లు ముద్ర వేసుకుంటున్నారు. దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇప్పటికైనా వివేకం రావాలని కోరుతున్నాను. ప్రభుత్వం నుండి ...........

(Interruptions)

MR. DEPUTY SPEAKER: I cannot see even the Minister. How can you obstruct the Chair's view? How can you obstruct the Chair's view?

(జె.ఎల్.సి వేయాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి నినాదాలు చేయసాగారు)

It is very un-fortunate. Very unfortunate. కనీసం సభా స్థానంలో ఎవరున్నా కూడా సభ కనపడేటట్లు ఉండాలి. ఆ విధంగా కాకుండా మీరు అడ్డుకోవడం చాలా బాధాకరం. Please go back to your seats.

**మ.12.40**

( స్పీకర్ పోడియంను చుట్టుముట్టి వున్న తెలుగు దేశం పక్ష సభ్యులు జెఎల్‌సి వేయాలి"...... "జెఎల్‌సి వేయాలి"...... అంటూ గట్టిగా నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః హౌస్‌ను ఇట్లాగే నడుపుకుందామా చెప్పండి? How can we run the House? You tell me.

(స్పీకర్ పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నినాదాలు కొనసాగించారు)

నేను ముందుగా మీ డిమాండును రీయిటరేట్ చేయటానికి మీ పార్టీ సభ్యులకే అవకాశమిచ్చాను కదా?

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

We can't lose the House like this. We should not lose the House like this. ఇప్పటికి నాలుగు రోజులుగా సభ జరగకుండా ఇలాగే కొనసాగుతున్నది. నాలుగు రోజులుగా సభ జరగటానికి ప్రయత్నం చేస్తూ ఉన్నా మీరు సహకరించకపోతే ఎట్లా? సభ జరగడానికి మీరు సహకరించకుండా ఇట్లా పోడియం దగ్గరకు వచ్చి నినాదాలు చేస్తూ వుంటే ఎలా చెప్పండి?

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మీరు ఈ విధంగా స్లోగన్స్ ఇస్తూ వుంటే సభను ఏ విధంగా నడుపుకుందామో చెప్పండి?

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

Government is very categorical. మీరు ముందుగా చర్చ చేయండి. చర్చ జరిపి మీరు లేవనెత్తాలనుకున్న అంశాలు ఆ చర్చలో లేవనెత్తండి. సభా సాంప్రదాయాలు, హౌస్‌లో పాటించ వలసిన రూల్స్‌ను కూడా గౌరవించండి.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాలు కొనససాగింపు)

Government is very categorical. They want a Discussion. డిస్కషన్ సందర్భంగా మీ డిమాండ్ గురించి లేవనెత్తండి.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

సభను జరపనివ్వకుండా ఈ విధంగా అడ్డుకుంటే మీకు ఏ విధంగానూ ఉపయోగం ఉండదు. సభను జరుపుకుంటేనే న్యాయం జరుగుతుంది. ఇదే అంశంపై మీరు చర్చలో పాల్గొని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. చర్చలో పాల్గొనటం ద్వారానే మీరు ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాగలుగుతారు. Government has categorically told you. They want a Discussion first.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు )

మీరు ముందు చర్చల్లో పాల్గొంటే చర్చల్లో వచ్చిన అంశాలపై ప్రభుత్వం ఖచ్చితంగా స్పందిస్తుంది. (పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు )

You must cooperate, otherwise I have no alternative except to adjourn the House. If you don't want, I can't run the House. Government has responded.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు )

డాక్టర్ (శ్రీమతి) జె. గీతా రెడ్డిః అధ్యక్షా, ప్రతి రోజూ మేం డిస్కషన్‌కు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాం. చర్చకు రెడీ అని చెబుతున్నాం. అయినప్పటికీ వాళ్లు ముందుకు రాకుండా ఈ మాదిరిగా కంటిన్యువస్‌గా ప్రతి రోజూ చేస్తూ టోటల్‌గా ఇన్వెస్ట్‌మెంట్ క్లైమేట్ పాడు చేస్తున్నారు. ఇన్వెస్టర్స్ రాకుండా పోయే పరిస్థితి ఏర్పడటం వల్ల మన రాష్ట్రానికి వచ్చే ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీస్ కూడా రాకుండా చేస్తున్నారు. దాని వల్ల ఎంతో మంది అనెంప్లాయ్డ్ యూత్‌కు ఎంప్లాయ్‌మెంట్ రాకుండా పోయే ప్రమాదముంది. They are spoiling the climate for the Entrepreneurs to come and invest in our State. In fact we have the best Industrial Policy in the Country. వారు చర్చించటానికి ముందుకొస్తే మేము అన్ని వివరాలతో రెడీగా ఉన్నాము. చర్చించటానికి అవకాశమున్నా వారు చర్చకు భయపడుతున్నారు. వారు ఏమి లేవనెత్తినా మేం చర్చకు రెడీ అని చెప్పినా వారు టైమ్ వేస్ట్ చేస్తున్నారు. వారు చర్చలో పాల్గొన్న తరువాత లేవనెత్తే అంశాలను బట్టి వాటిపై తీసుకోవలసిన చర్యల గురించి ఆలోచించి మేం చేస్తామా లేదా అన్నది చెప్పగలుగుతాము.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు )

MR. DEPUTY SPEAKER: Your voice is so loud.

House is adjourned to meet again at 9.00 AM tomorrow.

(The House then adjourned at 12.46 PM to meet again at 09.00 AM on Friday, the 25th March, 2011.)